TGTEL/25/A4812

వాయిస్ ఆఫ్

వందే భారత్

Voice of Vande Bharath

తెలుగు దినపత్రిక

సంపుటి : 01| సంచిక : 98 | పేజీలు : 04| వెల: రూ.3/-

తెలంగాణ

శనివారం | నవంబర్ 07, 2026

రాష్ట్రంలో కరువు రేవంత్ రెడ్డి సృష్టించిన 'రేవంత్ వృష్టి'

- తక్షణమే ఎకరానికి రూ.5,000 కరువు సాయం అందించాలని డిమాండ్
- రైతుల సంక్షేమాన్ని గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన బీఆర్ఎస్ నేత



2లో..

మెదక్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : రాష్ట్రంలో కనిపిస్తున్నది ప్రకృతి తెచ్చిన కరువు కాదని, ముమ్మాటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యంతో కూడిన 'రేవంత్ వృష్టి' అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మండిపడ్డారు. మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని చిలిపిచెడ్, హత్నూర మండలాల్లో కరెంటు కోతలు, సాగునీటి కొరతతో ఎండిపోయిన వరి పంట పొలాలను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌తో కలిసి ఆయన శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండిన పొలాల్లో రైతులను పరామర్శించి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. వర్షాలు కురిసి, నదుల్లో పుష్కలంగా నీళ్లున్నా సకాలంలో మోటార్లు ఆన్ చేసి నీళ్లను లిఫ్ట్ చేయకపోవడం వల్లే పంటలు ఎండిపోయాయన్నారు. దే



సీఎం రేవంత్ రెడ్డికి తేజ సజ్జా నిశ్చితార్థ ఆహ్వానం

సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన యువ నటుడు

హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : ప్రముఖ సినీ నటుడు తేజ సజ్జా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో సీఎంను కలిసిన ఆయన, తన నిశ్చితార్థ వేడుకకు రావాల్సిందిగా ముఖ్యమంత్రికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా తేజ సజ్జాను సీఎం రేవంత్ రెడ్డి అభినందిస్తూ, ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కలయికలో పలువురు ప్రముఖులు, నాయకులు కూడా పాల్గొన్నారు.

జీవో నెంబర్ 14పై బీఆర్ఎస్ రాద్ధాంతం



4లో..

- ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు మోతా రోహిత్ ముదిరాజ్
- బీసీ ఆత్మగౌరవ భవనాల నియామకాల్లో పారదర్శకతే ప్రభుత్వ లక్ష్యం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కు బహిరంగ సవాల్

మా డిమాండ్‌కు తలొగ్గే ఎస్టీలకు ప్రత్యేక కమిషన్



2లో..

- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత
- సామాజిక, భౌగోళిక సమస్యల దృష్ట్యా ప్రత్యేక కమిషన్ అవసరం
- 'జల్-జంగల్-జమీన్' హక్కుల రక్షణకు కమిషన్ కృషి చేయాలని ఆకాంక్ష
- ట్విట్టర్ వేదికగా టీఆర్ఎస్ చీఫ్ కవిత స్పందన

కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఓటుతో బుద్ధి చెప్పాలి

అర్హులైన నిరుద్యోగులు, పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

వరంగల్ సెంట్రల్ లైబ్రరీలో ఏనుగుల రాకేష్ రెడ్డి



4లో..

రైతులకు కరువు సాయం లేదు..

- సమ్మిట్‌లకు మాత్రం వందల కోట్లా?
- రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం
- బీఆర్ఎస్ నేత మన్నె గోవర్ధన్ రెడ్డి
- కరువు పరిహారంగా ఎకరాకు రూ. 30 వేలు అందించాలని డిమాండ్



4లో..

వాయిస్ ఆఫ్ Voice of Vande Bharath
వందే భారత్
VOICE OF VANDE BHARATH
శనివారం, నవంబర్ 07, 2026

రాష్ట్రంలో కరువు రేవంత్ రెడ్డి సృష్టించిన 'రేవంత్ వృష్టి'

◆ తక్షణమే ఎకరానికి రూ.5,000 కరువు సాయం అందించాలని డిమాండ్

◆ రైతుల సంక్షేమాన్ని గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన బీఆర్ఎస్ నేత



మెదక్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : రాష్ట్రంలో కనిపిస్తున్నది ప్రకృతి తెచ్చిన కరువు కాదని, ముమ్మాటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యంతో కూడిన 'రేవంత్ వృష్టి' అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మండిపడ్డారు. మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని చిలిపిచెడ్, హత్నూర మండలాల్లో కరెంటు కోతలు, సాగునీటి కొరతతో ఎండిపోయిన వరి పంట పొలాలను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌తో కలిసి ఆయన శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండిన పొలాల్లో రైతులను పరామర్శించి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. వర్షాలు కురిసి, నదుల్లో పుష్కలంగా నీళ్లున్నా సకాలంలో మోటార్లు ఆన్ చేసి నీళ్లను లిఫ్ట్ చేయకపోవడం వల్లే పంటలు ఎండిపోయాయన్నారు. దేవాదులలో 60 టీఎంసీలు ఎత్తే అవకాశం ఉన్నా కేవలం 18 టీఎంసీలే ఎత్తి, మిగతా గోదావరి నీళ్లను ఆంధ్రాకు వదిలిపెట్టారని ఆరోపించారు. మహారాష్ట్ర, కర్ణాటక తరహాలో పంట నష్టపోయిన రైతులకు తక్షణమే ఎకరానికి రూ. 5,000 కరువు సాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ తెచ్చిన రైతుబీమా పథకాన్ని ప్రీమియం కట్టకుండా రద్దు చేసి, ఇందిరమ్మ భీమా పేరుతో మళ్లీ దరఖాస్తులంటూ కాలయాపన చేస్తున్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలోనే 15,910 మంది రైతులకు రుణమాఫీ కాలేదు. పైగా వృద్ధుల పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు, వడ్ల డబ్బులను బ్యాంకులు క్రాప్ లోన్ కింద జమ చేసుకుంటున్నాయి. ఎండాకాలంలో రిపేర్ల పేరుతో సింగూరులో 20 టీఎంసీల నీటిని ఖాళీ చేసి 4 జిల్లాల తాగునీటిని ఎండబెట్టారు. ప్రజలకు నీళ్లు ఇవ్వకుండా బీరు ఫ్యాక్టరీలకు తరలిస్తున్నారు. కళ్లాలలోకి వడ్లు వచ్చినా కొనుగోలు కేంద్రాలు తెరవకుండా సన్నాల బోనస్ ఎగ్గొట్టేందుకు కుట్ర పన్నుతున్నారు. తక్షణమే ఉపాధి హామీ పనిదినాలు పెంచాలని, యాసంగి రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మా డిమాండ్‌కు తలొగ్గే ఎస్టీలకు ప్రత్యేక కమిషన్

◆ తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

◆ సామాజిక, భౌగోళిక సమస్యల దృష్ట్యా ప్రత్యేక కమిషన్ అవసరం

◆ 'జల్-జంగల్-జమీన్' హక్కుల రక్షణకు కమిషన్ కృషి చేయాలని ఆకాంక్ష

◆ ట్విట్టర్ వేదికగా టీఆర్ఎస్ చీఫ్ కవిత స్పందన



హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : తెలంగాణ రక్షణ సేన నిరంతర డిమాండ్‌కు తలొగ్గే ప్రభుత్వం ఎస్టీలకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలనే నిర్ణయానికి వచ్చిందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆమె 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఎస్సీ, ఎస్టీ కమిషన్లను కలిపి ఒకే కమిషన్‌గా ఏర్పాటు చేయడంతో అటు ఎస్సీలకు, ఇటు ఎస్టీలకు పూర్తి స్థాయిలో న్యాయం జరగలేదని, ఈ విషయాన్ని తాము పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని గుర్తు చేశారు. సమాజంలో ఎస్సీలు, ఎస్టీలు ఎదుర్కొంటున్న సామాజిక, భౌగోళిక సమస్యలు పూర్తిగా వేర్వేరు అని వివరించారు. ఎస్సీలు పీడన, అణచివేతను ఎదుర్కొంటుంటే, మరోవైపు ఆదివాసీలను రకరకాల పేర్లతో అడవులకు దూరం చేసే కుట్రలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో గిరిజనులు తమ అస్తిత్వమైన 'జల్-జంగల్-జమీన్'పై హక్కులు కోల్పోకుండా, వారి అభ్యున్నతి కోసం ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలనే నిర్ణయం ఎంతో మేలు చేస్తుందన్నారు. నూతనంగా ఏర్పాటయ్యే ఎస్టీ కమిషన్ గిరిజనుల ఆకాంక్షలకు ప్రతీకగా నిలుస్తూ వారి ఆత్మగౌరవాన్ని, సంస్కృతీ సంప్రదాయాలను కాపాడేలా పనిచేయాలని ఆమె ఆకాంక్షించారు.

సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

◇ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల పిలుపు

సూర్యాపేట, వాయిస్ ఆఫ్ వందే భారత్ : రాబోయే పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ఓటర్ల నమోదు, ప్రచార సరళి మరియు పార్టీ శ్రేణుల భాగస్వామ్యంపై నాయకులకు, కార్యకర్తలకు మంత్రి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పట్టభద్రుల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పట్టభద్రుల ఓటు.. ప్రజాస్వామ్యానికి బలం!

• బీఆర్ఎస్ నేత ఏనుగు రాకేష్ రెడ్డి

• వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదు అవగాహన

వరంగల్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : వరంగల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డితో కలిసి ఏనుగు రాకేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌కు వచ్చిన పట్టభద్రులను, అధికారులను వారు ఆత్మీయంగా పలకరించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రాముఖ్యతను వివరించిన ఏనుగు రాకేష్ రెడ్డి.. అర్హులైన ప్రతి పట్టభద్రుడూ తమ ఓటు హక్కును పొందేలా నమోదు ప్రక్రియపై విస్తృత అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో పట్టభద్రుల ఓటు అత్యంత కీలకమైనదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. చొరవ తీసుకుని ఓటరు నమోదుపై ప్రజల్లో చైతన్యం తెస్తున్న అధికారులకు, నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పలువురు అధికారులు, పట్టభద్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



వాయిస్ ఆఫ్ Voice of Vande Bharath
వందే భారత్
VOICE OF VANDE BHARATH
శనివారం, నవంబర్ 07, 2026

చర్లపల్లి పారిశ్రామిక ప్రాంత అభివృద్ధికి కేంద్రం మద్దతు

- పరిశ్రమల భాగస్వామ్యంతో యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ అందించాలి
- పాఠశాలలు, కళాశాలల్లో డ్రగ్స్ విక్రయాలు ఆందోళనకరం
- మల్కాజిగిరి ఎంపీ ఈటల స్పష్టీకరణ



చర్లపల్లి, వాయిస్ ఆఫ్ వందే భారత్ : చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతం సుమారు 2 వేల యూనిట్లతో దాదాపు లక్ష మందికి పైగా ఉపాధి కల్పిస్తోందని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తున్నందున ఈ పారిశ్రామిక ప్రాంతం మరింతగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువు పూర్తి చేసుకుని బయటకు వస్తున్న నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇందుకోసం ఇక్కడి పారిశ్రామికవేత్తల భాగస్వామ్యంతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. యువతకు సరైన పని, ఉపాధి లభించకపోవడం వల్లే వారు దారి తప్పి డ్రగ్స్ బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ 'నషా ముక్త్ భారత్' సంకల్పంతో మత్తు పదార్థాల నిర్మూలనకు కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 'ఈగిల్' పేరుతో ఎన్ని చర్యలు చేపడుతున్నప్పటికీ డ్రగ్స్ సరఫరాను పూర్తిగా అరికట్టలేకపోతున్నారని విమర్శించారు. విద్యాసంస్థలు, పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లోనే డ్రగ్స్ విక్రయాలు జరగడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, మత్తు పదార్థాల రహిత సమాజం కోసం అందరూ కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు.

ఎన్ఐటీ వరంగల్‌కు రూ.4 కోట్ల భారీ ప్రాజెక్టు

- 1,200 మంది నిరుద్యోగ యువతకు సాంకేతిక నైపుణ్య శిక్షణ
- పీఎంకేవీవై కింద కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు

వరంగల్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్‌కు రూ.4 కోట్ల విలువైన ప్రతిష్టాత్మక ప్రాజెక్టు మంజూరైంది. భారత ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని 'ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన' కింద ఈ ప్రాజెక్టును



కేటాయించారు. దేశవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, వెబ్ డిజైనింగ్, ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్ వంటి అధునాతన సాంకేతిక విభాగాలలో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉచితంగా శిక్షణ ఇవ్వడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఎన్ఐటీ వరంగల్‌కు చెందిన ప్రొఫెసర్ ఎస్. శంకర్ ఈ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 2027 మార్చి నాటికి సుమారు 1,200 మంది నిరుద్యోగ యువతీ యువకులకు అత్యుత్తమ స్థాయి నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. క్రమబద్ధమైన శిక్షణా కార్యక్రమాల ద్వారా యువతలో సాంకేతిక సామర్థ్యాలను మెరుగుపరిచి, వేగంగా మారుతున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో మెరుగైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించేలా తీర్చిదిద్దనున్నట్లు ఎన్ఐటీ వర్గాలు పేర్కొన్నాయి.

పున్నం చందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు

హనుమకొండ, వాయిస్ ఆఫ్ వందే భారత్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో 5వ డివిజన్‌లో శుక్రవారం ఓటర్ల ఎన్రోల్మెంట్ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశాల మేరకు, డివిజన్ అధ్యక్షుడు పున్నం చందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ నమోదు ప్రక్రియకు ముఖ్య అతిథిగా, డివిజన్ ఇన్‌చార్జ్ కుసుమ లక్ష్మీనారాయణ హాజరై నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటా తిరుగుతూ అర్హులైన పట్టభద్రుల నుంచి



ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తు ఫారాలను సేకరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పండగ సాగర్, ప్రభాకర్, సోషల్ మీడియా ప్రతినిధి విశాల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యాల సాధనలో జిల్లాల పనితీరు మెరుగుపడాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు
- వివిధ సంక్షేమ పథకాలు, విద్యాశాఖ, తాగునీటి సరఫరాపై సీఎస్ సుదీర్ఘ సమీక్ష
- వరంగల్ కలెక్టరేట్ నుండి హాజరైన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- మార్చి నాటికి 12 కోట్ల పనిదినాల కల్పనే లక్ష్యం



వరంగల్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల లక్ష్య సాధనలో జిల్లాల పనితీరు గణనీయంగా మెరుగుపడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు ఆదేశించారు. విద్య, వీబీజీరామ్ జీ పథకం, చేయూత పింఛన్ల వెరిఫికేషన్, తాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శుక్రవారం సచివాలయం నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో వరంగల్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్లు ఎల్.కిషోర్ కుమార్, వై.వి.గణేష్, ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు. జనవరి మొదటి వారంలోగా సమగ్ర శిక్షా అభియాన్, పీఎం శ్రీ పథకాల నిధుల వినియోగాన్ని 100 శాతానికి తీసుకెళ్లాలి. పీఎం శ్రీ కింద ఎంపిక చేసిన 794 పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచాలి. నిధుల వినియోగంపై ముఖ్యమంత్రి ప్రతి 10 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు యూనిఫారాలు, కిట్లు అందేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలి. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతతో అమలయ్యేలా చూడాలి. వేసవి ముగిసే వరకు తాగునీటి ఎద్దడి రాకుండా చూడటమే ప్రభుత్వ ప్రాధాన్యత. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు రూ.20 కోట్లు విడుదల చేశామని, నవంబర్ 15లోగా ప్రైవేట్ బోర్లు, ట్యాంకర్ల ద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో జిల్లా పంచాయతీ అధికారి, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ అధికారులతో 'జిల్లా తాగునీటి కమిటీ'లను ఏర్పాటు చేసి ప్రతి వారం సమీక్షించాలి. నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి చేతిపంపులు, బోరుబావుల మరమ్మతులు చేపట్టాలి. మార్చి నెలాఖరు నాటికి 12 కోట్ల పనిదినాలు కల్పించడమే లక్ష్యం. నవంబర్ నెలలో రోజుకు సగటున 5.5 లక్షల మంది కూలీలకు ఉపాధి కల్పిస్తూ గణనీయమైన పురోగతి సాధించామని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లకు కొత్త లోగోతో కూడిన స్టిక్కర్లు ఏర్పాటు చేయాలి. పెండింగ్‌లో ఉన్న రెండో విడత ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలి. "మన ఇసుక – మన వాహనం" యాప్ ద్వారా లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అందించాలి. లబ్ధిదారులకు ప్రతి సిమెంట్ బస్తాను రూ.230 కే అందజేయాలని, బస్తాపై రూ.100 చొప్పున మొత్తం రూ.50 వేల వరకు ప్రయోజనం లభిస్తుందని తెలిపారు. వరంగల్ జిల్లా రీజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ నాగపద్మజ, పలు శాఖల ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

దూదిమెట్ల బాలరాజు యాదవ్ అక్రమ అరెస్టు ఖండిస్తున్నాం

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డా.శ్రవణ్ దాసోజు మండిపాటు

హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మాజీ కార్పొరేషన్ ఛైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్‌ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ శ్రవణ్ దాసోజు తీవ్రంగా ఖండించారు. ప్ర జా స్వా మ్యం లో ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, రాజకీయ



విమర్శలకు సమాధానం ఇవ్వడం ప్రతిపక్షాల ప్రాథమిక హక్కు అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాధ్యతాయుతమైన ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పదవిలో ఉన్న బల్మూరి వెంకట్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెప్పు కోసమే ఆధారాలు లేని వ్యక్తిగత ఆరోపణలు చేశారని విమర్శించారు. అలాంటి నిరాధారమైన వ్యాఖ్యలకు ప్రతిపక్షంగా సమాధానం చెబితే నేరమా? తెలంగాణలో భావప్రకటన స్వేచ్ఛ లేదా? అని ప్రశ్నించారు. సీఎం స్థాయి వ్యక్తులే తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్నప్పుడు బదులివ్వడం తప్పా అని నిలదీశారు. రాష్ట్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ రాజ్యాంగం అమలవుతుందో, లేక ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెట్టే 'అనుముల రాజ్యాంగం' నడుస్తోందో డీజీపీ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ విమర్శలకు రాజకీయంగానే సమాధానం చెప్పాలి తప్ప, పోలీసులతో భయాందోళనలు సృష్టించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమన్నారు. ప్రభుత్వం ప్రతిపక్షాల అభిప్రాయాలను గౌరవించాలని హితవు పలికారు. బాలరాజు యాదవ్‌పై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఉపసంహరించుకుని, ఆయనను బేషరతుగా విడుదల చేయాలని బీఆర్ఎస్ తరపున డిమాండ్ చేశారు.

వాయిస్ ఆఫ్ వందే భారత్
Voice of Vande Bharath
VOICE OF VANDE BHARATH
శనివారం, నవంబర్ 07, 2026

జీవో నెంబర్ 14పై బీఆర్ఎస్ రాద్ధాంతం

- ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు మోతా రోహిత్ ముదిరాజ్
- బీసీ ఆత్మగౌరవ భవనాల నియామకాల్లో పారదర్శకతే ప్రభుత్వ లక్ష్యం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కు బహిరంగ సవాల్



హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : బీసీ ఆత్మగౌరవ భవనాల నిర్వహణలో పారదర్శకత తీసుకురావడం, వాటిని కొందరు వ్యక్తులు లేదా కుటుంబాల వ్యక్తిగత ఆస్తులుగా మారకుండా చూడటమే జీవో నెంబర్ 14 ప్రధాన ఉద్దేశమని ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు మోతా రోహిత్ ముదిరాజ్ స్పష్టం చేశారు. ఈ జీవోపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఉద్దేశపూర్వకంగా రాద్ధాంతం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రోహిత్ ముదిరాజ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులు బీసీ సంఘాల పేరుతో ట్రస్టులు ఏర్పాటు చేసి కుటుంబ వారసత్వానికి, ఆధిపత్యానికి అవకాశం కల్పించేలా వ్యవహరించారని ఆరోపించారు. బండ ప్రకాష్ ముదిరాజ్ తన కుటుంబ సభ్యులు, సన్నిహితులకు ప్రాధాన్యత కల్పించడమే దానికి నిదర్శనమన్నారు. ఆత్మగౌరవ భవనాలు ఏ ఒక్క నాయకుడి సొంత ఆస్తి కాదని, అవి ఆయా కులాల ప్రజలందరికీ చెందాల్సిన సామాజిక ఆస్తులని పేర్కొన్నారు. పదేళ్ల పాలనలో ఢిల్లీలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇచ్చిన నాయకులు, తెలంగాణలో బీసీ భవనాలను ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అన్ని బీసీ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నియామకాలు చేపట్టిందని తెలిపారు. అలాగే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్న వంటి బీసీ మహనీయుల సేవలకు తగిన గుర్తింపు ఇస్తోందన్నారు.బీసీల సంక్షేమం, ఆత్మగౌరవ భవనాలు, 42 శాతం రిజర్వేషన్లు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై దాసోజు శ్రవణ్‌తో ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని మోతా రోహిత్ ముదిరాజ్ సవాల్ విసిరారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఓటుతో బుద్ధి చెప్పాలి

- వరంగల్ సెంట్రల్ లైబ్రరీలో ఏనుగుల రాకేష్ రెడ్డి పిలుపు

వరంగల్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : రాబోయే పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్క నిరుద్యోగ యువకుడు, పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వరంగల్ రీజనల్ లైబ్రరీలో వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగ యువతను ఆయన కలిసి, ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. గత రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో నిరుద్యోగుల ఆశలు అడియాశలయ్యాయని, యువతను తీవ్రంగా దగా చేశారని విమర్శించారు. ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్న ప్రతి ఉద్యోగార్థి తమ నిరసనను, ఆవేదనను రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు రూపంలో వ్యక్తపరచాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాల సాధన, నిరుద్యోగుల హక్కుల పరిరక్షణ మరియు తమ భవిష్యత్తును కాపాడుకునేందుకు పట్టభద్రులు తమ ఓటు హక్కును ఆయుధంగా ఉపయోగించుకుని కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. “మీ ఓటు.. మీ భవిష్యత్తు.. మీ హక్కు” అనే నినాదంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటరు నమోదు ప్రక్రియలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



రైతులకు కరువు సాయం లేదు..

- సమ్మిట్‌లకు మాత్రం వందల కోట్లా?
- రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం
- బీఆర్ఎస్ నేత మన్నె గోవర్ధన్ రెడ్డి
- కరువు పరిహారంగా ఎకరాకు రూ. 30 వేలు అందించాలని డిమాండ్
- రాష్ట్రంలో 365 మండలాల్లో ఎండిపోతున్న పంటలు



హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : రాష్ట్రంలో తీవ్ర కరువు తాండవిస్తూ రైతులకు అన్యాయం జరుగుతుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాత్రం గ్లోబల్ సమ్మిట్ల ప్రచారంపై ఉన్న శ్రద్ధ రైతుల కష్టాలు తీర్చడంలో లేదని ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ మన్నె గోవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కరువు పరిస్థితులపై కేబినెట్ సమావేశంలో సమగ్రంగా చర్చించకపోవడం విచారకరమని, విందులు, వినోదాలు మరియు కమీషన్లకే కాంగ్రెస్ నాయకులు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఏకంగా 365 మండలాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నా మంత్రులు ఏసీ గదులు వదిలి పల్లెల్లో పర్యటించకపోవడం సిగ్గుచేటన్నారు. గ్లోబల్ సమ్మిట్ ప్రచారానికి వందల కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం, రైతులకు పంట నష్టపరిహారం అందించడానికి కేంద్ర నిధుల వంకలు చెప్పడం దారుణమని విమర్శించారు. ఎకరాకు రూ. 10 వేలు కాకుండా కనీసం రూ. 30 వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరి సాగు విస్తీర్ణం గత ఖరీఫ్‌లో 69.19 లక్షల ఎకరాల నుంచి ఈ సారి 57.04 లక్షల ఎకరాలకు (17.6 శాతం) పడిపోవడం వ్యవసాయ సంక్షోభానికి అద్దం పడుతోందన్నారు. కరువుపై అసెంబ్లీలో చర్చలతో ఎండిపోయిన పంటలకు నీళ్లు రావని, సీఎం స్వయంగా పల్లెల్లో పర్యటించి రైతులకు భరోసా ఇవ్వాలని సూచించారు. త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించి బుద్ధి చెప్పాలని కోరిన ఆయన, రైతుల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరిన కప్పల శ్రావణ్ కుమార్

- జవహర్ నగర్‌లో మరింత బలోపేతమైన బీజేపీ
- చెత్త డంపింగ్ యార్డ్ సమస్యపై పోరాటానికి ఎంపీ ఈటల పిలుపు



జవహర్ నగర్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : జవహర్ నగర్ 3వ డివిజన్‌కు చెందిన అంబేద్కర్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కప్పల శ్రావణ్ కుమార్ తన అనుచరులతో కలిసి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఎంపీ ఈటల వారికి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. కప్పల శ్రావణ్ కుమార్ వంటి క్రియాశీలక నాయకులు బీజేపీలో చేరడం వల్ల జవహర్ నగర్ ప్రాంతంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ముఖ్యంగా జవహర్ నగర్ చెత్త డంపింగ్ యార్డ్ వల్ల స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన ఆరోగ్య, పర్యావరణ సమస్యలపై తాము చేస్తున్న పోరాటంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఈటల పిలుపునిచ్చారు. స్థానిక సమస్యల పరిష్కారంలోనూ, ప్రజా వ్యతిరేక విధానాలపైనా రాజీలేని పోరాటాలు చేస్తామని, పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు, గౌరవం ఉంటాయని స్పష్టం చేశారు. స్థానిక డివిజన్ అధ్యక్షుడు కలికోట కమలాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి, నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి గాలి సంపత్ యాదవ్, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి ముత్యం సుజాత, పలువురు మోర్చా అధ్యక్షులు, సీనియర్ నాయకులు, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

‘సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్’ ప్రారంభోత్సవం

- ముఖ్య అతిథిగా హాజరైన నిర్మలా జగ్గారెడ్డి
- అత్యాధునిక సదుపాయాలతో ఈఎన్‌టీ, డయాబెటిక్ కేర్ సేవలు



సదాశివపేట, వాయిస్ ఆఫ్ వందే భారత్ : పట్టణంలోని ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన ‘సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్’ను మాజీ టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రి ప్రాంగణంలో రిబ్బన్ కట్ చేసి, జ్యోత్స్నపజ్వలన చేసి వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చారు. డాక్టర్లు శిరీష, రాజ్ కుమార్ పట్లోళ్ల ఆధ్వర్యంలో ఈ ఆసుపత్రి రూపుదిద్దుకుంది. ఆసుపత్రి మేనేజ్‌మెంట్ మాట్లాడుతూ.. ప్రత్యేకంగా ఈఎన్‌టీ, డయాబెటిక్ కేర్‌తో పాటు అన్ని రకాల జనరల్ వైద్య సేవలను అత్యాధునిక సాంకేతికతతో అందించనున్నట్లు తెలిపారు. సదాశివపేట పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్యాన్ని తక్కువ ఖర్చుతో అందించడమే తమ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ఈ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మునిపల్లి సత్యనారాయణ, వైస్ చైర్మన్ చిరు, సర్పంచ్ మధు, మిల్గిరిపేట సర్పంచ్ షాబుద్దీన్, దుర్గారెడ్డి, కుమార్, పట్టణ ప్రముఖులు, ఆసుపత్రి వైద్య బృందం, సిబ్బంది పాల్గొన్నారు.